# బతుకమ్మ చీరె ఆత్మగౌరవ ప్రతీక

- తెలంగాణ ఆడబిడ్డలకు కేసీఆర్ కానుక
- వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి
- 14గ్రామాల్లో బతుకమ్మ చీరెలు, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు పంపిణీ

శాయంపేట, అక్టోబర్ 4 : బతుకమ్మ పండుగ సందర్భం గా తెలంగాణ ప్రభుత్వం ఆడబిడ్డలకు ఉచితంగా అందిస్తున్న బతుకమ్మ చీరెలు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తాయని వరంగల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని సూర్యనాయక్ తండా, సాధనపల్లి, రాజుపల్లి, కాట్రపల్లి, నూర్జహాన్‌పల్లి, అప్పయ్యపల్లి, నేరేడుపల్లి, ప్రగతి సింగారం, పత్తిపాక, హుస్సేన్‌పల్లి, శాయంపేట, ఆరెపల్లి, మాందారిపేట, కొత్తగట్టు సింగారం గ్రామాల్లో బుధవారం బతుకమ్మ చీరెలు, యువకులకు క్రీడా పరికరాలను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీల్లో జరిగిన సమావేశాల్లో గండ్ర జ్యోతి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో సాగిన తెలంగాణ మలిదశ ఉద్యమంలో మహిళల పాత్ర కీలకమన్నారు. ఉద్యమంలో పాల్గొన్న మహిళలను గౌరవించుకునేందుకే బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బతుకమ్మ చీరెలకు వెలకట్టకూడదని, చీరెలు గౌరవానికి ప్రతీకలని తెలిపారు. అనేక రంగుల్లో పట్టుచీరెల వలె తయారు చేయించిన బతుకమ్మ చీరెలను మహిళలు తప్పకుండా వాడుకోవాలన్నారు. గ్రామీణ యువత క్రీడల్లో రాణించేందుకు క్రీడా పరికరాలను ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. యువత సద్వినియోగం చేసుకొని దేశ స్థాయి లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టిలతా లక్ష్మిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మారెపల్లి నందం, ఎంపీడీవో కృష్ణమూర్తి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, దైనంపల్లి సుమన్, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



శాయంపేట : బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి



చీరెలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ సరోజనారెడ్డి

## బతుకమ్మ చీరెలు పంపిణీ

దామెర : మండలంలోని ఓగులాపురంలో ప్రభుత్వం పంపించిన బతుకమ్మ చీరెలను సర్పంచ్ కేతిపల్లి సరోజనారెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. ఊరుగొండలో సర్పంచ్ గోగుల సత్యనారాయణ రెడ్డి, వైస్ఎంపీపీ జాకీర్‌అలీ, ఉపసర్పంచ్ జన్ను విద్యాసాగర్, దుర్గంపేట, పులుకుర్తి, పసరగొండలో సర్పంచులు యాదారాజేశ్వరి, గోవిందు అశోక్, మేడిపల్లి సాంబయ్య మహిళలకు బతుకమ్మ చీరెలను అందజేశారు. ల్యాదెళ్లలో సర్పంచ్ కుక్క శ్రావణ్యాఅనిల్, దామెరలో జడ్పీటీసీ కల్పన, కోగిల్వాయిలో సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి చీరెలను అందజేసి కుట్టుమిషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఏపీఎం ఝాన్సీ, మహిళలు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు జీవాలు పంపిణీ చేస్తున్న వైద్యాధికారి రమేశ్

## ‘సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి’

గీసుగొండ, అక్టోబర్ 4 : తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని పశువైద్యాధికారి రమేశ్ తెలిపారు. గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలో ఆరు గొర్రెల యూనిట్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యాదవుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గొర్రెల యూనిట్లను సబ్సిడీపై పంపిణీ చేస్తుందన్నారు. దేశంలో గొర్రెలను పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. 15,16వ డివిజన్లలో ఇప్పటి వరకు 101యూనిట్లను లబ్ధిదారులకు అందించామన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో పేద ప్రజలకు యూనిట్లను అందిస్తున్నమన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సంకరి శివకుమార్, యాదవ సంఘం నాయకులు రమేశ్, మల్లికార్జున్, కుమారస్వామి, జక్కుల రాజు, కుమారస్వామి, శివ, అనిల్ పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీలో ఎంపీపీలు**



ఆత్మకూరు : కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ సుమలత

ఆత్మకూరు/దామెర/గీసుగొండ, అక్టోబర్ 4 : ప్రభుత్వం పంపిణీ చేసిన క్రీడా పరికరాలను యువత సద్వినియోగం చేసుకుని ఆటల్లో రాణించాలని ఆత్మకూరు, దామెర ఎంపీపీలు మార్క సుమలత, కాగితాల శంకర్, గీసుగొండ జడ్పీటీసీ పోలీసు ధర్మారావు అన్నారు. బుధవారం ఆయా మండల పరిషత్ కార్యాలయాల్లో కేసీఆర్ స్పో ర్ట్స్ కిట్లను వారు సర్పంచులకు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలన్నారు. ఆత్మకూరు జడ్పీటీసీ కక్కెర్ల రాధి క, ఎంపీవో చేతన్‌కుమార్‌రెడ్డి మాట్లాడు తూ మండలంలోని 15గ్రామాలకు వాలీబాల్, క్రికెట్, డంబెల్స్ కిట్లు అందజేశామని తెలిపారు. ఆత్మకూరులో ఎంపీటీసీ అర్షం వరుణ్ గాంధీ, సర్పంచులు రంపీస మనోహర్, మచ్చిక యాదగిరి, రబీయాబీహుస్సేన్, మాదాసి రాజు, పీఈటీలు గ్రేస్, కిషన్, సూపరింటెండెంట్ వసంతరామ్, పంచాయతీ కార్యదర్శులు యాదగిరి, రవి, అనూష, కల్యాణి, సునిల్, లావణ్య, దామెరలో వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, ఎంపీడీవో కాసర్ల రవీందర్, గీసుగొండలో ఎంపీపీ భీమగాని సౌజన్య, తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీవో వీరేశం, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్

## కార్యాలయాలను పరిశీలించిన ఆర్డీవో శ్రీనివాస్

పరకాల, అక్టోబర్ 4 : పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ఆర్డీవో, తహసీల్ కార్యాలయ భవనాలను ఆర్డీవో కే శ్రీనివాస్ పరిశీలించారు. పరకాల పట్టణంలోని తహసీల్దార్ రోడ్డులో రూ.2.15కోట్లతో తహసీల్ కార్యాలయం, రూ.2.80కోట్లతో రెవెన్యూ డివిజనల్ కార్యాలయాన్ని ఒకే దగ్గర నూతనంగా నిర్మించారు. ఇప్పటికే నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. కాగా ఆర్డీవో శ్రీనివాస్ స్థానిక తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి బుధవారం కార్యాలయాలను పరిశీలించారు. ఇంకా చేపట్టాల్సిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

## జాతీయస్థాయి ఇన్‌స్పైర్‌కు గణేశ్ ఎంపిక

దామెర, అక్టోబర్ 4 : రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ అవార్డ్స్–2023లో ఉత్తమ ప్రయోగాలను ప్రదర్శించిన దామెర–కొత్తపేట క్రాస్ రోడ్డులోని ఎన్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి సూర గణేశ్ జాతీయస్థాయి ఇన్‌స్పైర్‌కు ఎంపికయ్యాడు. గణేశ్ పవర్‌థెఫ్ట్ డగ్ఇటెక్షన్ అండ్ ఇంటిమేషన్ ఎనర్జీమీటర్ ఇన్‌ఫర్మేషన్ త్రూ ఎస్.ఎం.ఎస్ విత్ ఆటో పవర్ కట్‌ఆఫ్ ప్రదర్శన జాతీయస్థాయికి ఎంపికైంది. ఢిల్లీలో జాతీయస్థాయిలో ఈ నెల 9,10,11వ తేదీల్లో జరిగే జాతీయ స్థాయి ఇన్‌స్పైర్‌కు ఎంపికైనందుకు ప్రాజెక్టు గైడ్ టీచర్ శ్రీనివాస్‌ను, విద్యార్థి గణేశ్‌ను ఎన్ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ నాయినేని సంపత్‌రావు, కరస్పాండెంట్ కళింగరావు, ప్రిన్సిపాల్ స్నిగ్ధరంజిత్, వైస్‌ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

## ‘సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి’



సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న సీఐ రవిరాజు

ఆత్మకూరు, అక్టోబర్ 4 : సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో యువకులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ రవిరాజు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ రవిరాజు మాట్లాడుతూ ప్రస్తుతం సెల్‌ఫోన్ల వినియోగం భారీగా పెరిగిందన్నారు. దీంతో ప్రజలు, యువకుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కొంతమంది సైబర్ నేరగాళ్లు వారి బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బులు కాజేస్తున్నారన్నారు. బ్యాంక్ పేరుతో ఏవైనా వివరాలు ఫోన్‌లోగుర్తు తెలియని వ్యక్తులు అడిగితే ఏమాత్రం చెప్పవద్దని సూచించారు. డయల్100, 1930పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్, సిబ్బంది, కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ‘భూసార యాజమాన్య పద్ధతులు భేష్’



భూసార యాజమాన్య పద్ధతులను పరిశీలిస్తున్న ఏంజిల్ రోసి

శాయంపేట, అక్టోబర్ 4 : రైతులు అవలంబిస్తున్న భూసార యాజమాన్య పద్ధతులు బాగున్నాయని ప్రాజెక్టు ఇంగ్లాండ్ ప్రతినిధి ఏంజి ల్ రోస్ అన్నారు. బుధవారం శాయంపేట, మండలంలోని రైతుల ఉత్పత్తిదారుల సంఘం నిర్వహిస్తున్న నేల పునరుత్పాదక వ్యవసాయ ప్రాజెక్టు కార్యక్రమాలను ఇంగ్లాండ్ ప్రతినిధి ఏంజిల్ రోస్ కొత్తగట్టు సింగారం, గంగిరేణిగూడెం, హుస్సేన్‌పల్లి గ్రామాలను సందర్శించి పరిశీలించారు. నేల పునరుత్పాదక వ్యవసాయ పద్ధతులను పంటల్లో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రసాయన పురుగుమందులతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా రైతులు భూసారం పెంపొందించడానికి అవలంబిస్తున్న సేంద్రియ వ్యవసాయ పద్ధతుల గురించి రైతులు నాగేశ్వరరావు, గజ్జల రవి, రాజేందర్, శ్రీనివాస్ వివరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు బాధ్యులు, రైతులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నడికూడ, అక్టోబర్ 4 : మండల కేంద్రానికి చెందిన తోర్నె అనిల్ ఇటీవల మృతి చెందాడు. కలిసి చదువుకున్న స్నేహితులు అనిల్ కుటుంబాన్ని బుధవారం పరామర్శించి రూ.25వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో మిత్రులు జీ కుమార్, ఓ అనిల్, జీ రాజ్‌కుమార్, ఎస్ సురేశ్, ఎస్ సుమన్, టీ మహేందర్, టీ రవి, కే అంజయ్య, రమేశ్, కృష్ణకాంత్, మల్లయ్య, విజేందర్, కుమార్, శ్రీను, మల్లేశ్, రమేశ్, రాజేందర్, సుమన్, రవికుమార్, సతీశ్, వెంకటేశ్, నగేశ్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

నడికూడ, అక్టోబర్ 4 : మండల కేంద్రంలో సర్పంచ్ ఊర రవీందర్‌రావు తండ్రి రాజేశ్వరరావు ఇటీవల మృతి చెందాడు. బుధవారం మండల యూత్ నాయకులు రాజేశ్వర్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు దురిశెట్టి చందు, పీఏసీఎస్ డైరెక్టర్ ఊర సతీశ్‌రావు, పర్కాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచంపల్లి రఘుపతి, యూత్ అధ్యక్షుడు బొల్లారం అనిల్, ప్రధాన కార్యదర్శి సురబు శ్రీకాంత్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు వెంకటేశ్, సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి బియ్యాల ప్రశాంత్, గుడికందుల శివ పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న యూత్ నాయకులు

## మహంకాళి ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే చల్లా కృషి

- అక్రమ నిర్మాణాల తొలగింపును బీజేపీ రాజకీయం చేస్తోంది
- మోరె వంశీయులు



మాట్లాడుతున్న మోరె వంశీయులు

పరకాల, అక్టోబర్ 4 : తహసీల్ కార్యాలయం రోడ్డులో అక్రమంగా ఉన్న డబ్బాల తొలగింపును బీజేపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని, మహంకాళి ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పూర్తిగా సహకరిస్తున్నారని మోరె వంశీయులు, మహంకాళి ఆలయ ధర్మకర్త మోరె సదానందం తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మహంకాళి ఆలయం ముందు ఉన్న డబ్బాలను మా కోరిక మేరకు మున్సిపల్ సిబ్బంది తొలగించినట్లు చెప్పారు. ఈ విషయంపై కొందరు బీజేపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి పనికట్టుకుని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. తమలోని కొందరికి డబ్బుల ఆశ చూపి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై విమర్శలు చేయాలని ఒత్తిడి తెస్తున్నట్లు తెలిపారు. రాజకీయంగా మీకు అండగా నిలుస్తానని వారు చెప్పినట్లు నడుచుకోవాలని, తమ వంశీయుల్లో చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. మొలుగూరి భిక్షపతి, ఇతర బీజేపీ నాయకులు ఇప్పటికైనా మా వంశీయుల్లో చిచ్చు పెట్టాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో మోరె రవి, మోరె రాజేందర్, మోరె రాజశేఖర్, లింగన్న, మధు, శంకర్, సారయ్య, చిరంజీవి, హరీశ్ పాల్గొన్నారు.